# భారతదేశ చరిత్ర

## సంగం యుగం

**1.** సంగం యుగం నాటి కవి, పండితులను పోషించిన రాజవంశం ఏది?

ఎ) చోళ　　బి) పాండ్య　　సి) పల్లవ　　డి) చేర

**2.** 'సంగం' గురించి మొదట ప్రస్తావించింది ఎవరు?

ఎ) తిరునావుక్కరసు　　బి) తిరువళ్లువార్　　సి) తొల్కప్పియర్　　డి) అగస్త్య

**3.** సంగం అంటే...?

ఎ) కవి పండిత పరిషత్　　బి) తమిళ రాజ్యాల కూటమి

సి) నదుల సంగమం　　డి) ఏదీకాదు

**4.** మొదటి సంగాన్ని ఎక్కడ నిర్వహించారు?

ఎ) కపటపురం　　బి) మధురై　　సి) కాంచీపురం　　డి) తెన్‌మధురై

**5.** రెండో సంగానికి సంబంధించి లభిస్తున్న ఏకైక గ్రంథం ఏది?

ఎ) మణిమేఖలై　　బి) శిలప్పధికారం　　సి) జీవక చింతామణి　　డి) తొల్కప్పియర్

**6.** కిందివాటిలో సంగం సాహిత్యంలో భాగం కానిది?

ఎ) ఎట్టుతొగై　　బి) పత్తుప్పాట్టు　　సి) పదినెన్ కీల్‌కనక్కు　　డి) మత్తవిలాస ప్రహసనం

**7.** తొల్కప్పియం గ్రంథం ఏ విషయానికి సంబంధించింది?

ఎ) రాజుల చరిత్ర　　బి) సంగీతం　　సి) నృత్యం　　డి) వ్యాకరణం

**8.** మధురైక్కంజి గ్రంథ రచయిత ఎవరు?

ఎ) నక్కీరర్　　బి) మంగుడి మరుదన్　　సి) కన్నన్　　డి) రుద్రశర్మన్

**9.** సంగం యుగం నాటి 'కురింజి' విభాగం దేనికి సంబంధించింది?

ఎ) కొండలు　　బి) అడవులు　　సి) తీర ప్రాంతం　　డి) వ్యవసాయ భూమి

**10.** కురల్ గ్రంథ రచయిత ఎవరు?

ఎ) నక్కీరర్　　బి) అగస్త్య　　సి) తిరువళ్లువార్　　డి) కన్నన్

**11.** తమిళ భూమికి చెందిన బైబిల్‌గా ప్రసిద్ధిచెందిన గ్రంథం ఏది?

ఎ) తిరుక్కురల్　　బి) పరిపాడల్　　సి) పలమొలి　　డి) శిలప్పధికారం

**12.** శిలప్పధికారం గ్రంథ రచయిత ఎవరు?

ఎ) ఇలంగో అడిగల్　　బి) సత్తనార్　　సి) తిరుతక్కదేవర్　　డి) నక్కీరర్

**13.** సంగం యుగం నాటి లలితకళల అభివృద్ధి గురించి తెలిపే గ్రంథం ఏది?

ఎ) తొల్కప్పియం　　బి) పన్నీరు పడలం　　సి) తిరుక్కురల్　　డి) మణిమేఖలై

**14.** దక్షిణ భారత రాజ్యాల్లో మెగస్తనీస్ పేర్కొన్న మొదటి రాజ్యం ఎవరిది?

ఎ) చోళులు　　బి) చేరలు　　సి) పాండ్యులు　　డి) పల్లవులు

www.eenadupratibha.net



R-21-11-15

**15.** తమిళ రాజ్యాల గురించి ప్రస్తావించిన మొదటి శాసనం ఏది?
ఎ) హాతిగుంఫ శాసనం  బి) అశోకుని శాసనాలు  సి) నాసిక్ శాసనం  డి) ఉత్తర మేరూర్ శాసనం

**16.** నక్కీరర్ ఎవరి ఆస్థాన కవి?
ఎ) నెడుం జెళియన్  బి) కరికాలుడు  సి) ముదుకుడిమి  డి) ఎవరూకాదు

**17.** సంగం యుగం నాటి చోళుల రాజధాని?
ఎ) మధురై  బి) ఉరయూర్  సి) కాంచీపురం  డి) తంజావూరు

**18.** సంగం యుగం నాటి చోళుల్లో ప్రసిద్ధుడు?
ఎ) ఎలార  బి) కరికాలుడు  సి) సెంగనన్  డి) ఇరుంపొరై

**19.** చేర రాజుల రాజధాని ఏది?
ఎ) వంజి  బి) కోయంబత్తూరు  సి) కన్యాకుమారి  డి) కొట్టాయం

**20.** చేర రాజుల్లో గొప్పవాడు ఎవరు?
ఎ) ఉడియెంజెరాల్  బి) నెడుంజెరాల్ అడన్  సి) కుట్టువన్  డి) సెంగుట్టువాన్

**21.** చోళుల భూభాగాన్ని ఏమని పిలిచేవారు?
ఎ) తొండై మండలం  బి) మలబార్  సి) వేంగడం  డి) ఏదీకాదు

**22.** కొర్కై ఎవరి ఓడ రేవు?
ఎ) పాండ్యులు  బి) చాళుక్యులు  సి) పల్లవులు  డి) చోళులు

**23.** చోళుల రాజ చిహ్నం ఏది?
ఎ) ధనస్సు  బి) పులి  సి) చేప  డి) సింహం

**24.** సంగం యుగంలో రాజు పుట్టినరోజు సంబరాలను ఏమని పిలిచేవారు?
ఎ) పెరునాల్  బి) సిరునాల్  సి) తిరునాల్  డి) రాజనాల్

**25.** రాజ్యాన్ని ఎలా విభజించారు?
ఎ) మండలం  బి) కుర్రం  సి) నాడు  డి) ఊర్

**26.** తీర ప్రాంత పట్టణాన్ని ఏమని పిలిచేవారు?
ఎ) పట్టిణం  బి) పుహార్  సి) చేరి  డి) ముదూర్

**27.** సంగం యుగంలో రథాలను లాగేందుకు ఉపయోగించిన జంతువులు ఏవి?
ఎ) ఎద్దులు  బి) గుర్రాలు  సి) ఎ, బి  డి) ఏనుగులు

**28.** సైనికుల శరీరాన్ని కాపాడటానికి ఏ జంతువు చర్మంతో తయారుచేసిన కవచాన్ని వాడేవారు?
ఎ) గుర్రం  బి) సింహం  సి) పులి  డి) ఎద్దు

**29.** యుద్ధంలో మరణించిన సైనికుల జ్ఞాపకార్థం పాతే రాళ్లను ఏమని పిలిచేవారు?
ఎ) వీరక్కల్  బి) నల్‌కోల్  సి) కేదహం  డి) ఏదీకాదు

**30.** సంగం యుగంలో కిందివాటిలో క్రూరమైన నేరం కానిది?
ఎ) గోవధ  బి) గర్భంలో పిండాన్ని చంపడం
సి) బ్రాహ్మణుడిని చంపడం  డి) పన్నులు చెల్లించకపోవడం

**31.** సంగం యుగంలో రైతులను ఏమని పిలిచేవారు?

ఎ) ఆందనార్ బి) అరసర్ సి) వైసియర్ డి) వెల్లాలర్

**32.** సంగం యుగంనాటి ముఖ్య దేవత?

ఎ) మురుగన్ బి) బ్రహ్మ సి) విష్ణు డి) శివుడు

**33.** కిందివాటిలో మురుగన్‌కు మరో పేరు కానిది?

ఎ) కార్తికేయ బి) సుబ్రమణ్యం సి) స్కంద డి) భాస్కర

**34.** సంగం కాలంలో కృష్ణుడిని పూజించిన వర్గం?

ఎ) గొర్రెల కాపరులు బి) యుద్ధవీరులు సి) వేటగాళ్లు డి) బ్రాహ్మణులు

**35.** ఉరయూర్ ఏ వ్యాపారానికి ప్రసిద్ధిగాంచింది?

ఎ) బంగారం బి) వజ్రాలు సి) నూలు వస్త్రాలు డి) పట్టు వస్త్రాలు

**36.** సంగం యుగంనాటి తమిళులు ఏ దేశంతో విదేశీ వ్యాపారం నిర్వహించలేదు?

ఎ) ఈజిప్ట్ బి) అరేబియా సి) రోమ్ డి) చైనా

**37.** సంగం యుగంలో దక్షిణ భారతదేశాన్ని సందర్శించిన గ్రీకు, రోమన్ వర్తకులను తమిళ సాహిత్యంలో ఏమని పేర్కొన్నారు?

ఎ) యవనులు బి) పహ్లావులు సి) అయ్యవానలు డి) శకులు

**38.** కిందివాటిలో సంగం సాహిత్యంలో గొప్ప పురాణ గ్రంథం కానిది?

ఎ) శిలప్పధికారం బి) మణిమేఖలై సి) పత్తుప్పాట్టు డి) అన్నీ

**39.** సంగం యుగం చివరి కాలంలో చేర రాజులతో నిరంతరం యుద్ధాలు చేసిన రాజవంశం ఏది?

ఎ) చోళ బి) పాండ్య సి) ఇక్ష్వాక డి) పల్లవ

**40.** సంగం యుగంనాటి గూఢచారులను ఏమని పిలిచేవారు?

ఎ) స్పాస బి) దూత సి) ఒర్రర్ డి) సంజయన్

**41.** మండలాన్ని ఎలా విభజించారు?

ఎ) నాడు బి) కుర్రం సి) కోట్టం డి) ఊర్

**42.** చోళరాజైన కరికాలుడు కావేరి నదిపై నిర్మించిన ఆనకట్ట వల్ల నీటిపారుదల సౌకర్యం పొందిన ప్రాంతం ఏది?

ఎ) పశ్చిమ మధురై బి) దక్షిణ ఆర్కాట్ సి) దక్షిణ తంజావూర్ డి) చెంగల్‌పట్

**43.** సంగం యుగ కాలంలో రోమన్ సామ్రాజ్యానికి ఎగుమతి చేసిన జంతువు/ పక్షి ఏది?

ఎ) కోతి బి) నెమలి సి) పులి డి) జింక

**44.** క్రీ.పూ. 20లో రోమన్ చక్రవర్తి అగస్టస్ ఆస్థానానికి రాయబారిని పంపిన తమిళ రాజు ఏ రాజ్యానికి చెందినవాడు?

ఎ) పాండ్య బి) చోళ సి) చేర డి) పల్లవ

**45.** కిందివాటిలో ప్రధానంగా దిగుమతి చేసుకున్నది?

ఎ) బంగారం, వెండి బి) కుండలు సి) మద్యం డి) వస్త్రాలు

**46.** కన్నగి విగ్రహాన్ని రూపొందించడానికి హిమాలయాల నుంచి రాయిని తీసుకువచ్చినట్లుగా ఏ చేర రాజు గురించి చెబుతారు?

ఎ) ఇమయవరంబన్ బి) సెంగుట్టవాన్ సి) కుట్టువన్ డి) నెడుంజెరాల్ అడాన్

www.eenadupratibha.net

**47.** రోమన్లు ఏ విషయంలో భారతీయ జీవనాన్ని, సంస్కృతిని పెద్దగా ప్రభావితం చేయలేదు?

ఎ) నాణేలు బి) కళలు సి) ఖగోళశాస్త్రం డి) అలంకరణ

**48.** కింది సంగం యుగం నాటి గ్రంథాల్లో బౌద్ధ మతం గురించి గొప్పగా పేర్కొన్నది?

ఎ) మణిమేఖలై బి) శిలప్పధికారం సి) కురల్ డి) తొల్కప్పియం

**49.** పుహార్‌లో ఏ దేవుడి గౌరవార్థం గొప్ప పండుగను నిర్వహించినట్లు సంగం పురాణాల్లో పేర్కొన్నారు?

ఎ) వేంకటేశ్వరుడు బి) మురుగన్ సి) ఇంద్రుడు డి) స్వామిమలై

**50.** ఎక్కడ నిర్వహించిన పురావస్తు తవ్వకాలు దక్షిణ భారతదేశంతో రోమన్‌ల వ్యాపారం గురించి తెలియజేయడం లేదు?

ఎ) అరికమేడు బి) నాట్టమేడు సి) కాంచీపురం డి) పల్లవనేశ్వరం

**51.** పుహార్‌లోని మత్స్యకారుల జీవితం గురించి తెలియజేసే గ్రంథం ఏది?

ఎ) శిలప్పధికారం బి) తిరుక్కురల్ సి) తొల్కప్పియం డి) పట్టినప్పాలై

**52.** కిందివాటిలో సంగం యుగం నాటి ప్రధాన ఎగుమతుల్లో కానిది?

ఎ) మిరియాలు బి) పసుపు సి) బియ్యం డి) ఉల్లిపాయలు

## జవాబులు

1-బి; 2-ఎ; 3-ఎ; 4-డి; 5-డి; 6-డి; 7-డి; 8-బి; 9-ఎ; 10-సి; 11-ఎ; 12-ఎ; 13-డి; 14-సి; 15-బి; 16-ఎ; 17-బి; 18-బి; 19-ఎ; 20-డి; 21-ఎ; 22-ఎ; 23-బి; 24-ఎ; 25-ఎ; 26-ఎ; 27-సి; 28-సి; 29-ఎ; 30-డి; 31-డి; 32-ఎ; 33-డి; 34-ఎ; 35-సి; 36-డి; 37-ఎ; 38-సి; 39-బి; 40-సి; 41-ఎ; 42-సి; 43-బి; 44-ఎ; 45-ఎ; 46-బి; 47-డి; 48-ఎ; 49-సి; 50-డి; 51-డి; 52-డి.

**రచయిత: భాస్కర్ వేడియం**

www.eenadupratibha.net